

3

# పది పరీక్షలకు సంసిద్ధులవ్వండిలా!

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 17, మార్చి 2025 పేజీలు: 04

## పలు అభివృద్ధి పనులకు

# శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి



### - ఘన స్వాగతం పలికిన యశస్వినీరెడ్డి, ఝాన్సీరెడ్డి



**ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు, మార్చి 16:** స్టేషన్ ఘనపూర్‌లో 800 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన. చేసిన సీఎం రేవంత్ రెడ్డి. ఆదివారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని శివునిపల్లి గ్రామంలో ఈరోజు 800 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, వేలాది మంది ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీఎంకు ఘన స్వాగతం పలికినా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి, పాల్గొని వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉంది. 800 కోట్ల రూపాయల ప్రాజెక్టులు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ భవిష్యత్తును మారుస్తాయి" అని అన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామానికీ సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి పనులు అందిస్తారని అన్నారు. ఈ బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు హాజరై అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు తెలిపారు. స్థానిక రైతులు, మహిళలు, యువత ఈ ప్రాజెక్టులు తమ జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అవకాశముందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టుల పూర్తి అమలుతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం రాష్ట్రంలో అత్యుత్తమ అభివృద్ధి చెందిన ప్రాంతంగా మారుతుందని అన్నారు.



## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యలపై

# కలెక్టర్ సమీక్ష





అచ్చంపేట,
(నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-మార్చి 16:

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని దోమల పెంట లోగల ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్ లోపల సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నట్లు, డి1, డి2 ప్రదేశాల్లో రెట్టింపు సహాయక బృందాలతో పనులు మరింత వేగవంతం చేసినట్లు తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే బృందం, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ బృందం, హైడ్రా, మిగతా 2లో..








# ఎస్ఎల్‌బిసి టన్నెల్ సహాయక చర్యలపై కలెక్టర్ సమీక్ష

(మొదటిపేజీ తరువాయి..)

ర్యాట్ మైనర్స్ బృంద సభ్యులతో భారీ స్థాయిలో సహాయక చర్యలు కొనసాగిస్తూ, సహాయక బృందాలకు అవసరమైన అన్ని సౌకర్యాలను, పనికి కావలసిన సామాగ్రిని, నిరంతరం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగే విధంగా సహాయక బృందాలకు పౌష్టికాహారం, తాగునీరు, మరియు మెడికల్ సపోర్ట్, సమయానికి అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఎస్ఎల్‌బిసి, టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారినీ గుర్తించడానికి జరుగుతున్న సహాయక చర్యలలో దేశంలో గల అన్ని సహాయక బృందాలను సహాయక చర్యల్లో వినియోగిస్తున్నట్లు, అదునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, టన్నెల్ ప్రమాదంలో రెస్క్యూ నిర్వహించే నిపుణుల నుంచి సలహాలు సూచనలు స్వీకరిస్తూ, సహాయక చర్యలు జరుగుతున్న విధానాన్ని రోజు సమీక్షించుకుంటూ సహాయక బృందాల మధ్య సమన్వయం తో పని చేసే విధంగా అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ,సింగరేణి మైన్స్ రెస్క్యూ టీమ్, ఎన్డిఆర్ఎఫ్ (నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్), ఎస్డిఆర్ఎఫ్ (స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్),ర్యాట్ మైనర్స్,కడావర్ డాగ్స్, హైడ్రా,అన్వి రోబోటిక్స్,దక్షిణ మధ్య రైల్వే, బృందాల అధికారులు పాల్గొన్నారు.

# ముస్లింల సమస్యలు పరిష్కరిస్తా

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 16:

ముస్లిం మైనార్టీల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మదర్సే ఇస్లామియా దారుల్ ఊలూమ్లో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. జమీయత్ ఉలేమా-ఏ-హింద్ జిల్లా అధ్యక్షుడు, మదర్సా కరస్పాండెంట్ మౌలానా మహమ్మద్ సయీద్ అహ్మద్ ఖా షీ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్నదనీ, దీనితో పాటు ముస్లిం మైనార్టీల అవసరాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. కొత్త షాదీ ఖానాలు, ఖబర్ స్థానాల ఏర్పాటు కోసం ముస్లిం పెద్దలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఖమ్మం నగరంలో రెండు కొత్త షాదీ ఖానాలను నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామని, ముస్లిం సమాజం సూచించిన ప్రదేశంలో వాటిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. "నన్ను గెలిపించిన ముస్లిం సోదరుల మద్దతును నేను ఎన్నటికీ మరిచిపోను. మీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా" అని మంత్రి హామీ ఇచ్చారు. కలెక్టర్ ముజమిల్ ఖాన్ మాట్లాడుతూ, ముస్లిం పెద్దలు లేవనెత్తిన సమస్యలపై రంజాన్ మాసంలోనే, మరో రెండు వారాల్లో కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు. జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా శాంతియుత వాతావరణంతో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని, ఇక్కడి ప్రజలు సామరస్యంగా జీవిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# గిరిజన యువతకు ఆర్థిక సాధికారత

- రాజీవ్ యువ వికాసం.. యువతకు వెలుగొచ్చిన మార్గం: ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్



భద్రాచలం, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 16:

తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన "రాజీవ్ యువ వికాసం పథకం" ప్రకటించింది. ఈ పథకం ద్వారా గిరిజన నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలను అందించేందుకు ప్రణాళికలను ఆమోదించామని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాల్లోని అర్హత గల గిరిజన నిరుద్యోగులు తమ దరఖాస్తులను ఆన్లైన్ పోర్టల్ (https://tgobmmsnew.cgg.gov.in) ద్వారా సమర్పించవచ్చని ఆయన వెల్లడించారు. అర్హత ప్రమాణాలు, అందుబాటులో ఉన్న పథకాలు మరియు ఇతర వివరాలు అధికారిక వెబ్‌సైట్ https://tgobmms.cgg.gov.inలో పొందుపరచబడ్డాయి. ఈ దరఖాస్తు ప్రక్రియ ఈ నెల 17వ తేదీ నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు కార్యాలయాన్ని లేదా మీ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయాలను సంప్రదించవచ్చు. అలాగే, ఈ పథకం గురించి సమాచారం పొందడానికి 94928 06325 లేదా 98485 22841 నంబర్లకు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాల్లోని ఎంపీడీవోలు "రాజీవ్ యువ వికాసం" పథకం గురించి గిరిజన నిరుద్యోగ యువకులకు విస్తృతంగా అవగాహన కల్పించి, దరఖాస్తు ప్రక్రియను పురిగొల్పేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు.



# మీకు మీరే సైన్యం.. విజయం మీదే

- ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు అట్లూరి వెంకటరమణ

ఖమ్మం, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 16:

మీ ఓటమి తప్పటడుగుని ఎప్పుడూ అనుకోకండి.అది ఓటమి కాదు.భవిష్యత్ లో మీరేం చేయకూడదో తెలిపే విలువైన పాఠాలని,విజయ సాధనే ఊపిరిగా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు అట్లూరి.వెంకటరమణ ఉద్బోధించారు. పెవిలియన్ గ్రౌండ్ సమీపంలోని దూరదర్శన్ కేంద్రం ప్రక్కన గల సాంఘిక సంక్షేమ విద్యార్థినుల వసతి గృహంలో సంక్షేమాధికారిణి శ్రీమతి యం.కోమలి అధ్యక్షతన ఆదివారం జరిగిన వ్యక్తిత్వ వికాస సదస్సులో విద్యార్థినులను తమ తమ అంతర్గతశక్తులను గుర్తించే విధంగా అట్లూరి వారికి ప్రేరణను అందించారు. కష్టాలు ఎదురైన ప్రతిసారి మరింత పరిణితి చెందాలని అదే కష్టం మనకిచ్చే పిలుపని అన్నారు. ప్రపంచాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళుతున్న కేంద్ర శక్తి మహిళలేనని కుటుంబానికి దూరంగా నెలల తరబడి అంతరిక్షంలో అనివార్య పరిస్థితులలో ఉండిపోయిన సునీత విలియమ్స్ మనో నిబ్బరం ఎంతో స్ఫూర్తివంతమైనదని ఆమె నుండి పట్టుదల నేర్చుకోవాలని అన్నారు. దేశానికి ఎనిమిది సార్లు బడ్జెట్ అందించిన మేథో సంపన్నురాలు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తనదైన ముద్రతో భారతదేశాన్ని ప్రపంచంలోనే ఐదవ పెద్ద ఆర్థిక శక్తిగా తయారు చేశారని మహిళ తలచుకుంటే ఏదైనా సాధించగలదనే దానికి ప్రబల ఉదాహరణ అన్నారు. తల్లిదండ్రులు పుట్టుకకు కారణమైతే మీ భవిష్యత్ కు మీరే కారణమని మీపై మీకున్న నమ్మకమే విజయ సూత్రమన్నారు. బాలికా విద్యకై ప్రాణత్యాగానికి సిద్ధబడిన మలాలా పోరాట స్ఫూర్తి సంచలనమని అతి చిన్న వయస్సులో ఆమె చూపిన తెగువ నోబుల్ శాంతి బహుమతి వరకు పయనం అద్భుత చరిత్ర అన్నారు. ఇందిరాగాంధి, ద్రౌపది ముర్ము, సుచేత కృపలాని, దుర్గాబాయ్ దేశుమ్ఖ్ వంటి నాయకగణం, రుద్రమదేవి, ఝాన్సీలక్ష్మీబాయ్ వంటి వీరవనితల జీవితాలే ఆలంబనగా ఎదిగి ప్రపంచంపై మీ సంతకం పెట్టాలని ఉత్సాహపరిచారు. అనంతరం ఏయస్‌డిఓ రవూఫ్, హెచ్‌డబ్లుఓ కోమలి విద్యార్థినులు అట్లూరి వెంకటరమణను శాలువా, మెమెంటోలతో సన్మానించారు.



# పది పరీక్షలకు సంసిద్ధులవ్వండిలా...!

**ప్రియమైన తెలంగాణ పదవ తరగతి విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు...!**

తొర్రూర్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 16

మీరు జీవితంలో ఒక ముఖ్యమైన మలుపు తీసుకునే ఘట్టానికి చేరుకున్న ఈ సమయంలో మీకు నా శుభాకాంక్షలు. ఌ21.03.2025 నుంచి జరిగే ఈ పరీక్షలు మీ భవిష్యత్తును తీర్చిదిద్దే మెట్టుపడిగానే కాదు, మీ కలలకు బాటలు వేసే ముందడుగు. పరీక్షలంటే భయం కాదు ௩ అవి మీ శ్రమను, పట్టుదలను పరీక్షించడానికి ఒక అవకాశమే!

ఇప్పుడు మీరు ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా ముందుకు సాగాలి. సరైన ప్రణాళిక, క్రమశిక్షణ, పట్టుదలతో మీ లక్ష్యాన్ని చేరుకోవచ్చు. మీరు మెరుగైన ఫలితాలు సాధించడానికి కొన్ని ముఖ్యమైన సూచనలు, జాగ్రత్తలు మీ కోసం:

**పరీక్షలకు సిద్ధమయ్యే విధానం:**

**సమయపాలన:**

ప్రతిరోజూ చదువుకోడానికి ఒక సమయ పట్టిక తయారు చేసుకోవాలి.

– ముఖ్యమైన పాఠాలకు ఎక్కువ సమయం కేటాయించాలి.

– ప్రతి 45 నిమిషాలకు 5-10 నిమిషాల విరామం తీసుకుని మానసిక ఉల్లాసం పొందాలి.

– సెల్‌ఫోన్, టీవీ, సోషల్ మీడియా వంటి వాటికి దూరంగా ఉండాలి.

**సిలబస్‌పై పూర్తి అవగాహన:**

మొత్తం సిలబస్‌ను పూర్తిగా చదివి, ముఖ్యమైన అంశాలను గుర్తించాలి.

గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలను పరిశీలించి తరచుగా వచ్చే ప్రశ్నలను అంచనా వేసుకోవాలి.

బలహీనమైన అంశాలపై మరింతగా దృష్టిపెట్టాలి.

**ఆరోగ్యకరమైన జీవనశైలి:**

సమయానికి నిద్రపోవాలి (రోజుకు 6-8 గంటలు). పోషకాహారం తీసుకోవాలి (ప్రోటీన్లు, విటమిన్లు, పండ్లు, కూరగాయలు తప్పనిసరిగా తీసుకోవాలి. ఉదయాన్నే యోగా, ప్రాణాయామం, వ్యాయామం చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది.


**నోట్స్ తయారీ & రివిజన్:**

ముఖ్యమైన అంశాలపై స్వంతంగా చిన్న నోట్స్ తయారు చేసుకోవాలి.

కొత్త విషయాలను చివరి నిమిషంలో చదవకూడదు ௩ ఇప్పటికే నేర్చుకున్న విషయాలను మాత్రమే పునరావృతం చేయాలి.

**పరీక్షా హాల్‌లో పాటించాల్సిన ముఖ్యమైన మార్గదర్శకాలు:**

**పరీక్షకు తీసుకెళ్లాల్సిన అవసరమైన**





**వస్తువులు:**

హాల్ టికెట్ లేనిదే పరీక్షకు అనుమతి లేదు.

పెన్నులు, పెన్సిల్స్, ఎరేజర్, స్కేల్, కలర్ పెన్ (ప్రదర్శన కోసం)నీటి బాటిల్ఌ (లేబుల్ లేకుండా).

గంట లేని సాదా వాచ్ (సమయాన్ని చూసుకోవడానికి).

**పరీక్షా హాల్‌లో అనుసరించాల్సిన నియమాలు:**

చేయాల్సినవి

ప్రశాంతంగా ఉండాలి:

పరీక్షా కేంద్రానికి ముందుగా చేరుకోవాలి.

ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదవాలి:

ఏ ప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలో ముందే నిర్ణయించుకోవాలి.

సులభమైన ప్రశ్నలకు ముందు సమాధానం రాయాలి:

హడావుడి చేయకుండా, ప్రశాంతంగా రాయడం వల్ల తప్పులు తగ్గుతాయి.

చేతిరాత శుభ్రంగా, స్పష్టంగా ఉండాలి:

మూల్యాంకన చేసే వారు స్పష్టంగా చదవగలిగేలా రాయాలి.

ప్రదర్శన మెరుగ్గా ఉండాలి:

**ముఖ్యమైన విషయాలను హైలైట్ చేయాలి.**

– శీర్షికలు, ఉపశీర్షికలు వ్రాయాలి.

– పొరపాట్లు జరగకుండా చూసుకోవాలి.

**పరీక్షా హాల్‌లో చేయకూడనివి :**

– చివరి నిమిషం వరకు కొత్త విషయాలు చదవకండి.

– హడావుడిగా సమాధానం రాయకండి.

**అందరితో పోల్చుకోవద్దు:**

ప్రతిఒక్కరి శైలి వేరుగా ఉంటుంది. మీ శ్రమమీదే విశ్వాసం పెట్టుకోండి.

**కాపీచేయడం వంటి తప్పులకు పాల్పడకండి:**

మీరు మీ శక్తిని నమ్మాలి.

– ఌఫలితాల గురించి ముందే ఆందోళన చెందకండి:ఌ మీరు చేసే ప్రయత్నమే మీ నిజమైన విజయం.

పరీక్షల తర్వాత:

ఫలితాల కోసం ఆందోళన వద్దు:

మీరు ఎంత నేర్చుకున్నారో, ఎంత ప్రయత్నించారో ௩ అదే నిజమైన విజయం.

ఇష్టమైన ఆటలు ఆడండి, విశ్రాంతి తీసుకోండి:

– మళ్లీ ఉల్లాసంగా కొత్త ప్రయాణానికి సిద్ధం కావాలి.

-మీ భవిష్యత్తు కోసం సరైన కోర్సును ఎంచుకోండి:ఌ మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సలహాలతో ముందుకు వెళ్లండి.

**చివరగా:**

"నీ లక్ష్యాన్ని చేరుకునే మార్గంలో ఏది ఎదురొచ్చిన ధైర్యంగా ముందుకు సాగు. విఫలం అవ్వకపోవడం కాదు ௩ ప్రయత్నించకపోవడమే అసలైన పరాజయం!"

మీ అందరికీ పరీక్షల కోసం హృదయపూర్వక శుభాకాంక్షలు!

**"నీ ఆత్మవిశ్వాసమే నీ విజయం!"**

# దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్ ను ఘనంగా సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

దళితుల సమస్యలు పరిష్కరించాలని దళిత సంఘాల జేఏసీ నాయకులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల జేఏసీ నాచారం డివిజన్ కన్వీనర్ గా నూతనంగా ఎన్నికైన కరాటే శ్రీరామ్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం దళిత సంఘాల జేఏసీ నాయకులు దళిత వాడలు అభివృద్ధి చేయాలని, దళితుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ నాయకులు కార్పొరేటర్ ప్రభుదాస్, నల్ల రాధాకృష్ణ, ప్రొఫెసర్ ఆర్ఎస్ ప్రసన్నకుమార్, వేముల మారయ్య, నల్ల బాబు, కొరవక అంజి, కొమ్మగళ్ళ వెంకటేశ్వర్లు, బొద్దు శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో యువకుడు మృతి

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 16



కరెంట్ షాక్ కు గురై యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన శ్రీరాం సోమన్న (25) తన కుల వృత్తి క్షవరం చేసుకుంటూ తల్లిదండ్రులతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున కాళ్ళు చేతులు కడుక్కుని ఇంటి ముందున్న రేకుల షెడ్ ఏర్పాటు చేసిన ఇనుప తీగపై ఉన్న షార్టు ను తీసుకుంటున్న క్రమంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి సోదరుడు యాకాంబ్రం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలు ఆగవు

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్**

పెద్దవంగర ఫోకస్న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 16




అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలను ఆపలేరని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. రేవంత్ రెడ్డి హామీలను నెరవేర్చకుండా జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గానికి రావడాన్ని నిరసిస్తూ అడ్డుకోవడానికి వెళ్తున్న బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా రంగు రాములు గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను విస్మరించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో అక్రమ అరెస్టులు, అరాచకాలు మొదలయ్యాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని, రైతులు, మహిళలు, యువత ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును రాష్ట్ర ప్రజలు అంతా గమనిస్తున్నారని ఇప్పటికైనా అక్రమ అరెస్టులకు ముగింపు పలకాలని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో కట్టోజు భాస్కర్, కోట కుమార్, జాటోత్ శంకర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా బంజరుల మూడో రోజు హెూలీ వేడుకలు





అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 16

బంజారా హెూలీ హెూలీ వేడుకల్లో భాగంగా మూడోరోజు ఘనంగా నిర్వహించడం జరిగినది. నాగర్ కర్నూలు జిల్లా జ్యోతి నాయక్ తండ, రాయల గండి తండ గ్రామంలో గ్రామాల్లో వారి సాంప్రదాయాల ప్రకారం గ్రామస్తులందరూ కలిసి గ్రామంలో హెూలీ సందర్భంగా ఉంచే పెద్దమనిషి గెరియా గుండు నాయక్ మరియు గ్రామ పెద్ద మనుషులు జ్యోతి నాయక్ మరియు గ్రామ పెద్ద మనసులో ప్రజలు అందరూ కలిసి వారి హెూలీ పండుగ సాంప్రదాయాల ప్రకారం నృత్యాలు పాటలు నాతో ఊరేగింపు ఘనంగా నిర్వహించి ప్రతి గడపగడపకు తిరిగి గ్రామ పెద్దల ఆశీర్వాదం ఇస్తూ మరియు గ్రామంలో అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పంటలతో మరియు ఉద్యోగాలు అవి అన్ని రకాలుగా గ్రామము అభివృద్ధి చెందాలని ఆశీర్వదస్తు ప్రతి గడపగడప తిరిగి ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది అదేవిధంగా మధ్యాహ్నం వేళల్లో గ్రామస్తులందరూ రంగులు పూసుకుని హెూలీ వేడుకలు నిర్వహించడం జరిగినది. తదనంతరము గ్రామస్తులు వారి సాంప్రదాయాల ప్రకారం యాటలు కోసి హెూలీ అమ్మవారికి నైవేద్యం సమర్పించడం జరిగినది తదనంతరము హెూలీ వేడుకలు ముగించడం జరిగింది.





## పెద్ద మనసుతో 20 వేల ఆర్థిక సహాయం అందజేసిన మాలోత్ సునీత

తొర్రూరు ఫోకస్ న్యూస్ మార్చి 16

తల్లి,తండ్రిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ను కాంగ్రెస్ పార్టీ మండల మహిళ నాయకురాలు మాలోతు సునీత రాజేందర్ పెద్ద మనసుతో దంపతులు అండగా నిలిచారు. ఆదివారం తోరూర్ మండలంలోని హరిపిరాల గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతోష్ తండ్రి సుంచు రాములు ఇటీవల మృతిచెందగా ఆదివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సంతోష్ కు రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సునీత రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సంతోష్ కుటుంబం చేసిన త్యాగం ఎంతో గొప్పదన్నారు.కుమారుని పార్టీకి అంకితం చేయడంలో తండ్రి రాములు పాత్ర ఎంతో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం సేవలందిస్తున్న సంతోష్ కుటుంబానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెలికట్ట కాంగ్రెస్ పార్టీ

గ్రామ ఇంచార్జి జలకం శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ దీకొండ యాకన్న, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల కుమార్,బిసి సెల్ అధ్యక్షుడు కొమ్ము శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంజీవ, బోజ్యా తండా గ్రామ అధ్యక్షుడు మాలోత్ శంకర్, నాయకులు బంధు వెంకన్న, మాలోత్ రవీందర్,కొమ్ము యాకన్న,మాలోత్ బాబురావు, జాటోత్ రామ్ లాల్, జాటోత్ శ్రీను, బానోత్ రామచంద్రు, నేతావత్ రాములు, బానోత్ తేజ నాయక్, మాలోత్ యాకు నాయక్,మాలోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## చేనేత కార్మికుల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా మోతె విక్రమ్

తొర్రూరు ఫోకస్ న్యూస్ మార్చి 16



ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రం లోని పద్మశాలి బజారులో పద్మశాలి చేనేత కార్మికుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన రేగొండ వెంకటేశ్వర్లు, అధ్యక్షుడిగా మోతె విక్రమ్, ప్రధాన కార్యదర్శి పెండెం వెంకన్న, కోశాధికారిగా మోతె శ్రీనివాస్ లను ఆ సంఘం పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పద్మశాలి కులస్తులకు ప్రభుత్వం నుండి రావలసిన అన్ని సంక్షేమ పథకాలు అందజేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పెండెమ్ రమేష్, పెండెం పెద్ద ఉప్పలయ్య, జంజిరాల నాగరాజు, జిల్ల అశోక్ , సదాశివుడు, పెండెం చిన్న ఉప్పలయ్య, కొండబత్తుల శ్రీనివాస్, జంజిరాల శ్రీనివాస్, తాటి జగదీష్, చంద రాజు, వెలిగేటి నాగేందర్, మోతె సురేష్, తాటి నాగరాజు, మోతె లక్ష్మణ్, మార్గం ఉపేందర్, మోతె సోమన్న, జంజిరాల ఉపేందర్, రేగొండ రామకృష్ణ, పాము వెంకట సోములు, బత్తుల జనార్ధన్, కొండబత్తుల ఈశ్వర్, చందా సోమనాథం, రేగొండ రవి, ఉపేందర్, వెలిగేటి సత్యం, పంపాన మహేష్, తుమ్మ కుమార్, దుస్స వెంకటయ్య, జంజిరాల ప్రభాకర్ పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 16

ముఖ్యమంత్రి సహాయ నిధితో ఎంతోమంది నిరుపేదల ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తుందని

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం పెద్ద వంగర మండల పరిధికి చెందిన 20 మందికి 6.88 లక్షల సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డి మాట్లాడారు. ఆర్థిక స్తోమత లేక అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు ప్రజలకు సకాలంలో సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్వోసీల పత్రాలను అందజేసి మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మార్కెట్ డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్, మండల సీనియర్ నాయకులు బండారి వెంకన్న, సోమాచారి, ముత్తినేని సోమన్న, కన్నె సంతోష్, రమేష్, సుధాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.